

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

March 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 21 | పేజీలు : 4


## అవార్డు గ్రహీతలకు అభినందన

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి అవార్డులను సాధించిన వర్సిటీ ఆచార్యులను బీసీ ఆచార్య పి.బి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఏపి సైంటిస్ట్ అవార్డులను సాధించిన ఏయూ సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులు సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, ఫార్మశీ విభాగ ఆచార్యులు కె.ఈశ్వర కుమార్లను ఆయన తన కార్యాలయంలో మ ంగళవారం అభినందించారు.

## ఏఐఎంఏ ఉపాధ్యక్షునిగా ఆచార్య డి. వి. ఆర్ మూర్తి



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి ఆల్ ఇండియా కమ్యూనికేషన్ అండ్ మీడియా అసోసి యేషన్(ఏఐసిఎంఏ) ఉపాధ్యక్షునిగా ఎన్నిక య్యారు. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాల కాలం కొనసాగుతారు. ఇటీ వల న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య మూర్తిని ఉపాధ్యక్షునిగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా. ఆచార్య మూర్తిని విభాగ ఆచార్యులు డాక్టర్ చల్లా రామక్రిష్ణ అభినందించారు.

# ఏయూతో నాస్కామ్ అవగాహన ఒప్పందం

## వర్సిటీలో బలిటి- ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు శ్రీకారం

**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయంతో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్(నానామ్) అవగాహన ఒప్పందం చేసుకుంది. శనివార ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో వీసీ ఆచార్య పి.వి.జి.డ్ ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఎ ఆచార్య వి. క్రిష్ణమోహన్, నాస్కామ్ సెంటర్ హెర్ ఎం.కళ్యాట్లు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి. ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ది త్తరాంధ్రలోని మూడు జిల్లాలకు ఉపయుక్తంగా ఈ కేంద్రం సేవలు అందిచాలని సూచించారు. ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలతో అనుసంధానం చేస్తూ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ నిర్వహణ జరపాలన్నారు. ఏయూకు అనుబంధంగా లేని కళాశాలల విద్యార్థులకు సైతం ఈ కేంద్రం సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, నాస్కామ్ సంయుక్తంగా ఏయూతో ఈ కేంద్రాన్ని విద్యార్థులకు ఉపయుక్తంగా నిర్వహిస్తుందన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ హెచ్ ఎం. కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్రంలో ల్యాబ్ ఏర్పాటు, స్టార్టప్ ఇంక్యుకేషన్ పర్యవేక్షణ, పరిశ్రములతో అనుసంధానం చేయడం, విద్యార్థులకు ఇటు అందించడం, టెక్నికల్ వర్కు నిర్వహణ, ఇన్నోవేషన్ సమిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందున్నారు. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఏంంటివై), రాష్ట్ర ప్రభుత్వ బట్టి అండ్ సి విభాగం, నామ్ సమన్వయం చేస్తూ ఏయూలో ఈ కేంద్రం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఏయూ ఇంక్యుకేషన్ సెంటర్ ఇరవి, డాక్టర్ హెచ్, పురుషోత్తం, ఆచార్య వి. భుజంగ రావు, ఆచార్య రమాసుధ.. నానామ్ ప్రోగ్రాం మేనేజర్ పణ విద్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటోలో.. ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

# విశాఖలో అమెరికన్ కార్నర్ ఏర్పాటు

## ఏయూతో అమెరికన్ కాన్సులేట్ ఎంఓయూ


### రాష్ట్ర విద్యా శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



**ఎయూ న్యూస్, మార్చి :** విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన ఏయూ-అమెరికన్ కాన్సులేట్ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. విశాఖ నగరంలోని ఏయూలో అమెరికన్ కాన్సులేట్ నూతనంగా ఏర్పాటు చేయనున్న అమెరికన్ కార్నర్కు సంబంధించిన అవగాహ ఒప్పందంపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, అమెరికన్ కాన్సులేట్ జనరల్ జోయల్ రీఫ్ మన్లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన ఆంధ్రప్రదేశ్-అమెరికాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. అమెరికన్ కార్నర్ ఏర్పాటుతో విద్యార్థులకు అమెరికా విద్య, సంస్కృతి, ఉన్నత విద్య అవకాశాలు వంటివి తెలుస్తాయన్నారు. అమెరికాలో విద్యను అభ్యరించే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి యువతకు నిర్దిష్టమైన దిశానిర్దేశం చేసే దిరిగా పనిచేస్తున్నారన్నారు. దీనికి అవసరమైన విధంగా రాష్ట్రంలో అమ్మఒడి, ఫీజు రీయింమెంట్, జగనన్న వసతి దీవెన వంటి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేయడం జరుగుతోందన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టే సాహసోపేతమైన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని వివరించారు. డిగ్రీ స్థాయిలో ఇంటర్ షిప్, నైపుణ్య ఆధారిత విద్యను అందిస్తూ ప్రత్యక్ష జ్ఞానాన్ని పెంపొందించే దిశగా విద్యా విధానం మార్పు: చేసానున్నారు. తద్వారా పరిశ్రమల అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువతను. తీర్చిదిద్దడం సాధ్యపడు తోందన్నారు. విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని, జ్ఞానాన్ని, అవగాహన కలిగించే అమెరికన్ కార్నర్ నిర్వహణ ఉంటుందన్నారు. అధునాతన సాంకేతికత సహాయంతో గ్లోబల్ ప్లాట్ఫార్మ్ గా ఇది నిలుస్తుందన్నారు. సౌత్ ఇండియాలో తొలి కేంద్రంగా ఇది ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంటుందన్నారు. ఈ ప్రక్రియలో ఏయూ భాగస్వామ్యాన్ని తాము అభినందిస్తున్నామన్నారు. అమెరికన్ కాన్సులేట్ జనరల్ జోయల్ రీఫ్ మాన్ మాట్లాడుతూ అమరికా సంస్కృతి, సమాచారం అందించే కేంద్రంగా ఇది ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. మరింత బలమైన సంబంధాన్ని అమెరికా పెంపొందిస్తోందన్నారు.

ఉన్నతవిద్యాశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి సతీష్ చంద్ర మాట్లాడుతూ ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలతో అనుసంధానం చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఉన్నత విద్య రంగంలో ఎక్కువ మంది యువత అడుగెదాలని ముఖ్యమంత్రి ఆరిస్తున్నారన్నారు. వియు బీసీ ఆచార్య పి.బి.జి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పరిపాలనా రాజధాని విశాఖ నగరానికి, ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఈ కేంద్రం ఎంతో ప్రత్యేకతను తీసుకువస్తుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డికి విశాఖ నగర అభివృద్ధిపై ఉన్న ఆసక్తికి ఇది నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలకు అమెరికాకు సంబంధించిన విభిన్న అంశాలపై విస్తృత సమాచారాన్ని పొందే అవకాశం ఈ కేంద్రం కల్పిస్తుందన్నారు. త్వరలో కేంద్రం సేవలు ప్రారంభిస్తామన్నారు.

కార్యక్రమంలో ఢిల్లీలోని మిషన్ ఇండియా ప్రతినిధి మార్క్ విరెల్స్ అమెరికన్ కాన్సులేట్ అధికారి డేవిడ్ హెయిర్, ఏయూ స్టార్ ఆచార్య రెజిస్ట్రార్ ఆచార్య జి.క్రిష్ణమోహన్ ఏయవా బస్ ఆర్వెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





# ఏయూకు కాన్సెల్ గ్రూప్ విరాళం

## సిఎస్ఆర్ నిధులుగా రూ 13.02 లక్షలు అందజేత



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయానికి కాన్సెల్ గ్రూప్ సంస్థ సిఎస్ఆర్ నిధులు రూ.13,02,500 అందజేసింది. ఉన్నత విద్య అభివృద్ధికి ఈ నిధులను వినియోగించాలని కోరింది. సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జె.డి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్కు కానెల్ గ్రూప్ హైడ్ ఆఫ్ గ్లోబల్ కాంప్లెయిన్స్ వీణ జన, హెడ్ ఆఫ్ లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ అనీల్ ప్రతిలు 13.02 లోల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రియల్ 7 నుంచి ప్రి పిహెచ్ఐ పరీక్షలు



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్-కామర్స్ కళాశాల పరిధిలో ఎంఫిల్, ప్రి పిహెచ్ఐ పరీక్షలను ఏప్రియల్ 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రియల్ 7వ తేదీన పేపర్ 1, 8వ తేదీన పేపర్ 2, 9వ తేదీన వైవా వాయిన్ నిర్వహిస్తామన్నారు. మద్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు వీటిని నిర్వహిస్తామన్నారు. వాత్ర పరీక్షలను కామర్స్, మేనేజ్మెంట్ విభాగ భవనంలోను, వైవా వాయిస్ ప్రిన్సిపాల్ కార్యాలయంలోను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లను పరీక్ష తేదీకి మూడు రోజుల ముందుగా అందిస్తామన్నారు.

# ఏయూకు మహీధర కెమికల్స్ రూ.10 లక్షల విరాళం

## ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్లో యుటిలిటీ సెంటర్ ఏర్పాటుకు సహాయం



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మహీధర కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 10 లక్షలు విరాళంగా అందించింది. మంగళవారం ఉదయం సంస్థ ప్రతినిధి, పర్చేజ్ మేనేజర్ ఎం. సూర్య నారాయణ రాజు సంస్థ తరపున రూ.10 లక్షల చెక్కు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహనక్కు అందజేశారు. ఈ నిధులను ఏయూలో ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్లో యుటిలిటీ సెంటర్ ఏర్పాటుకు వెచ్చించాలని వీరు కోరారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న విప్లవాత్మక కార్యక్రమాలకు తమ వంతు సహాకారంగా దీనిని అందించామన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను ఆవిష్కర్తలుగా, యువ పారిశ్రామిక వేత్తలుగా నిలపే కార్యక్రమాలకు తాము సహకారం అందించడం ఆనందాన్నిచ్చిందన్నారు. తమ సంస్థ సామాజిక బాధ్యతగా ఉన్నత విద్యను, యువతను ప్రోత్సహించే ఉద్దేశంగా దీనిని అందించామన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వ విద్యాలయానికి ఉపయుక్తంగా నిధులు అందించడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులకు వర్సిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరింత సహకారం అందిస్తూ, వర్సిటీ ప్రగతిలో భాగం కావాలని కోరారు.



## కోవిడ్ వాక్సీన్ తీసుకున్న ఏయూ రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్

**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ శనివారం కోవెడ్ వాక్సిన్ తీసుకున్నారు. ఉదయం ఆయన ఆంధ్ర మెడికల్ కళాశలకు వెళ్లి వాక్సిన్ వేయించుకున్నారు. కోటెడ్ నియంత్రణరు వాక్సిన్ ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. అదే విధంగా ప్రజలు మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, సానిటైజర్ వినియోగించడం తప్పనిసరిగా చేయాలన్నారు.

## 18 నుంచి రెండు వారాల ఎఫ్‌డిపి కార్యక్రమం

### కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డి



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల 18 నుంచి 31వ తేదీ వరకు రెండు వారాల ఏఐసిటిఇ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామన్న 'షాలో అండ్ డీప్ ఫౌండేషన్స్' అంశంపై నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వ యకర్త ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యు లు సి.ఎన్.వి. సత్య నారాయణరెడ్డి అన్నారు. ఎఫ్డిపి సదస్సులో భాగంగా 22 టెక్నికల్ సెషన్స్ ఉంటాయన్నారు. దేశ వ్యాప్తంగా 300 మందికిపైగా ప్రతినిధులు ఈ ఎఫ్ఎడిపిలో పాల్గొన డం. జరుగుతోందన్నారు. ఐఐటి, ఐఐఎస్సీ, ఎన్ఐటి విశ్వ విద్యాలయాలకు చెందిన ఆచార్యులు, సాంకేతిక నిపుణు లు ఎన్ఏపీలో పాల్గొని ప్రసంగాలు అందిస్తారన్నారు. ఐఐటీ ఢిల్లీ సివిల్ ఇంజనీరింగ్ పూర్వ విభాగాధిపతి ఆచార్య జి.వి రావు గురువారం ఉద యం సదస్సును ప్రారంభిస్తారన్నారు.

# క్రెడిట్ కోర్సుగా ఐపిఆర్ ఆమోదం తెలిపిన ఉన్నత విద్యామండలి

**ఎయూ న్యూస్, మార్చి:** ఆంధ్రవిశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో వీణ, కిటెక్ విద్యార్థులకు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్(ఐసిఆర్) ను క్రెడిట్ కోర్సుగా నిర్వహించ సున్నారు. 2020-21 విద్యా సంవత్సరం నుంచి దీనిని విద్యార్థులకు క్రెడిట్ కోర్సుగా అందించాలని ఏయూ ప్రతిపాదించింది. ఏయ ప్రతిపాదనను ఉన్నత విద్యా మండలి అమోక్షం తెలిపింది. ఈ సదర్భంగా ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి బపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్, పురుషోత్తం స్వీకరించారు. ఐపిఆర్ కోర్సును క్రెడిట్ కోర్సుగా అమలు చేయడానికి ఉన్నత విద్యామండలి ఆమోదం తెలపడం పట్ల వీసీ ఆచార్య పి.వి.జి.డిప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కోర్సును అందిస్తున్న తొలి విశ్వవిద్యాలయంగా ఏ నిలుస్తుంద న్నారు. నూతన విద్యా విధానం 2020లో భాగంగా నైపుణ్యాభివృద్ధికి ఈ కోర్సులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు.



# సి.వి రామన్ స్ఫూర్తిగా యువత ఎదగాలి






**ఎయూ న్యూస్, మార్చి :** దేశం గర్వించే భారతీయ శాస్త్రవేత్త సి.వి రామన్ స్ఫూర్తిగా యువత ఎదగాలని ఏయూ ఆచార్య కె.సమత అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ భౌతిక శాస్త్ర విభాగంలో సి.వి రామన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసాపత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె. సమత మాట్లాడుతూ దేశానికి అవసరమైన మేధస్సును అందించే కేంద్రంగా ఏయూ నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విభాగాలను తనిఖీచేసిన ప్రిన్సిపాల్



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ శనివారం ఉదయం పలు విభాగాలను తనిఖీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో స్ట్రాంగ్ రూమ్లుగా వినియోగిస్తున్న విభాగాలలో జరుగుతున్న పనులను గమనించారు. తరగతి గదులను ఎన్నికల సంఘానికి ఇవ్వడం జరిగిందని ఈ నెల 15వ తేదీ నుంచి తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యురాలు ఆచార్య టి. శోభశ్రీ, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, డాక్టర్ చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్యాన్ని ప్రజల సంస్కృతులు ప్రభావితం చేస్తాయి

## విదేశీ భాషల అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి





**ఎయూ న్యూస్, మార్చి :** వాణిజ్య రంగాన్ని దేశ సంస్కృతి ప్రభావితం చేస్తుందని ఏయూ విదేశీ భాషల అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి అన్నారు. శనివారం ఉదయం ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూఎస్ఎస్ఐబి)లో విద్యార్థులనుద్దేశించి ఆయన కల్చరల్ కమ్యూనికేషన్ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా విభిన్న దేశాలలో వాణిజ్య విధానాలు, సంబంధాలు రీతులను వివరించారు. అమెరికా, యుకె,జపాన్, ఆసియా దేశాలు, చైనా తదితర దేశాలను ఉదహరిస్తూ వైవిధ్యత. సారూప్యతలను తెలియజేశారు. పలు దేశాలు సామాజిక నియమాలను పాటిస్తాయన్నారు. వ్యాపార, వాణిజ్య రంగంలో పరస్పర నమ్మకం. పారదృకత ఎంతో ప్రధానమన్నారు. ఓరియంటల్ కల్చర్, అక్సిడెంటల్ కల్చర్ల ప్రాధాన్యతలు వివరించారు. మన అనుభవాలు, వైఖరులు, ప్రవర్తనల ప్రభావం ఉదాహరణలతో విపులీ కరించారు. సంస్కృతిని తెలియ చేసే కేంద్రాలుగా కుటుంబం, పాఠశాల, మత సంబంధ స్థలాలు, సామాజిక మాధ్యమాలు నిలుస్తున్నాయన్నారు. భారతీయ కుటుంబం విశిష్టత, బలమైన సాంస్కృతిక పునాదులను నిర్మిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

# కొవిడ్ పట్ల ఆందోళన వద్దు

## ఏయూ సైకాలజీ విభాగంలో ఉచిత కౌన్సిలింగ్

## రెండో దశలో మరింత అప్రమత్త విద్యార్థులకు

## అవగాహన సదస్సులో ఆచార్య ఎంఏఆర్ రాజు



**ఎయూ న్యూస్, మార్చి :** ప్రపంచ వ్యాప్తంగా కరోనా రెండో దశలో విజంభిస్తున్న సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కొడి- 194 సంబంధించి ఎటువంటి భయాందోళనలు చెందవద్దని ఆంధ్రా యూనివర్సీటీ సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎంఏఆర్ రాజు అన్నారు. సోమవారం సైకాలజీ విభాగంలో విద్యార్థులకు కొవిడ్ రెండో దశకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పలువురు ప్రజలు తీవ్ర భయాందేళనలు చెందుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే యాంగ్జటీ. యాంగర్ భయం, ఫోలియా, ఒత్తిడి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. అయితే ఇటువంటి వారికోసం ఏయూ సైకాలజీ విభాగంలో ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఆయా సమస్యల పరిష్కరానికి తగిన కౌన్సిలింగ్ తీసుకుని నూరు శాతం మెరుగైన ఫలితాలను పొందవచ్చున్నారు. ఉచితంగానే కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. అందు కోసం. అవసరమైన కౌన్సిలింగ్ నిపుణులను సిద్ధం చేశామన్నారు. ప్రత్యక్ష్యంగా ఏదో శృంగా(ఆన్లైన్) సిఎలు పొందవచ్చునన్నారు. అంతేకాకుండా మెరుగైన పౌష్టికాహారం, సామాజిక దూరం, మాస్క్, శానిటైజర్లను ఉపయోగించాలన్నారు. యూరప్ దేశాల్లో శ్రావిడ్ రెండో దశ అధికంగా ఉందని, భారత్ లో కూడా పలు రాష్ట్రాల్లో ఇప్పటికీ ప్రారంభమైందన్నారు. దాని ప్రభావం పట్టి తెలుగు రాష్ట్రాల్లో కూడా కేసుల సంఖ్య క్రమినీ పెరుగుతుండటాన్ని గమనిస్తున్నామన్నారు. మన దేశంలో కెవిడ్ వ్యాక్సిన్ అందుబాటులో కి వచ్చిన నేపద్యంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వ్యాక్సిన్ వేసుకోవాలని పిలుపునిచ్చాడు. దీని వల్ల రోగ నిరోధక శక్తి(డూస్టన్) పెరుగుతుందన్నారు. 2000లో కొవిడి తీవ్రు ప్రభావం చూపించిందని, కాబట్టి చాలా మంది ప్రజలకు దీనిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నారన్నారు. రెండో దశలో కూడా ఏమాత్రం భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రజలు అవగాహనతో మొగలగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సునీత,సుభాషిణి, శర్వాణీ, పరిశోధక విద్యార్థులు శ్రీనుబాబు.వి.దామోదర్ నాయుడు రాజశేఖర్, ఇమ్రానతో పాటు ఆయా విభాగాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరంతా రాజని ఘనంగా సత్కరించారు.

# పరీక్ష కేంద్రాల పరిశీలన

## అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జి.నాగరాజ



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను ఆర్ట్స్, కామర్స్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగ రాజ బుధవారం ఉదయం పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, బిఓఎస్ చైర్మన్ ఆచార్య చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుడు మర్రివేముల శ్రీనివాస్‌కు ఏయూ డాక్టరేట్



**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి(ఏపిఎన్‌పిఎస్) రాష్ట్ర అద్యక్షుడు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు మర్రివేముల శ్రీనివాస్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. పొలిటికల్ సైన్స్-పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో మాజీ రెక్టార్ ఆచార్య ఇ.ఏ నారాయణ, విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందంల సంయుక్త పర్యవేక్షణలో ' చైల్డ్ లేబర్ ఇన్ ఇండియా-ఏ కేస్ స్టడీ ఇన్ విశాఖపట్నం జిల్లా' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను శ్రీనివాస్ స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్సిటీకి కలర్ ప్రింటర్ బహూకరణ

## రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్

**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏ 8' విభాగానికి వర్సిటీ విశ్రాంత ఆచార్యులు, ఫార్మశీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కె.పి.ఆర్ చౌదరి కుటుంబ సభ్యులు కలర్ ప్రింటర్ను బహూకరించారు. ఆచార్య కె.పి.ఆర్ చౌదరి సతీమణి కె. అన్నపూర్ణ నూతన ప్రింటర్ను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ చేతుల మీదుగా విభాగ సూపరింటెంట్ కె.వి.ఎన్ క్రిష్ణకు అందజేశారు. విశ్వవిద్యాలయంలో పెన్షన్ విభాగం అందించిన సమర్ధ సేవలకు గుర్తింపుగా పెన్షన్ విభాగానికి, పెన్షనర్లకు ఉపయుక్తంగా కలర్ ప్రింటర్ను అందించడం జరిగిందన్నారు.



# ఏపిసెట్ రెండో దశ కౌన్సెలింగ్ వాయిదా

## మెంబర్ సెక్రటరీ ఆచార్య కె. శ్రీనివాస రావు



**ఎయూ న్యూస్, మార్చి :** రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏప్రిసెట్ 2020 రెండో దశ కౌన్సెలింగ్ను వాయిదా వేస్తున్నట్లు మెంబర్ సెక్రటరీ ఆచార్య కె. శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 నుంచి ఏప్రియల్ 1వ తేదీ వరకు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహించాల్సిన రెండో దశ సర్టిఫికేట్లు. పరిశీలన, కౌన్సెలింగ్లను వాయిదా వేసామన్నారు. మరళా ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామన్నారు. విద్యార్థులు దీనికి గమనించాలని ఆయన సూచించారు.

# సృజనాత్మకంగా విద్యా విధానం సాగాలి

## వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్



**ఎయూ న్యూస్, మార్చి :** విద్యా విధానం సృజనాత్మకంగా, ఆవిష్కరణలకు మార్గం చూపేదిగా నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ అరదమిడ్ సెనేట్ మందిరంలో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్ క్లూజన్ అండ్ ఇట్లూజివ్ పాలసీ (సిఎస్ఎస్ఎఐపి) నూతన విద్య విధానంపై నిర్వహించిన వెబినార్ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. నూతన విద్య విధానం 2020 విద్యావిధానాన్ని ఆసక్తిదాయకంగా తీర్చిదిద్దుతోందన్నారు. ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వి.సుధాకర్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోను పెంపొందించే విధంగా ప్రభుత్వ విధానాలు నిలుస్తున్నాయన్నారు. ఎన్ఆర్టిసి పూర్వ సంచాలకులు, ఏయూ ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ హెచ్. పురుషోత్తం మేధోహక్కులపై ప్రసంగించారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.సుబ్బారావు, బరంపురం వర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఎ.కె పరీచ, సెంట్రల్ వర్సీటీ సిక్కిం ఆచార్యులు కె.రా రామ్మోహన్, డాక్టర్ స్వాతి చక్రవర్తి తదిరతులు ప్రసంగిస్తారు.

# అభివృద్ధికి వాహకాలుగా యువతరం నిలవాలి

## ఐఐఎంఏ సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్










**ఎయూ న్యూస్, మార్చి :** అభివృద్ధికి వాహకాలుగా యువతరం నిలవాల్సిన అవసరం ఉందని ఐఐఎంఏ సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఉదయం శివాజిపాలెంలోని ఏయూస్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్లో బిటిపి-ఎంబిఏ కోర్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సామాజికి ప్రాధాన్యత కలిగిన ఉపాదిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఏయూలో ఏర్పాటుచేసిన యూఎస్ఏ లో నిర్వహిస్తున్న కోర్సులో 21 దేశాల విద్యార్థులు, ప్రవేశం పొందడం ఎంతో ప్రత్యేకమన్నారు. తద్వారా సమ్మిళిత, వైవిధ్యతలను నెలవుగా ఈ గోర్పు నిలుస్తుందన్నారు. సంవృద్ధిగా, సుసంపన్నం అవుతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్నారు. మంచి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలిగి ఉందన్నారు. వాణిజ్య, వ్యాపార రంగాలకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం విధానాలు నిలుస్తున్నాయన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జె.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచీకరణ నేపథ్యంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కరికులంను ఐఐఎంచి తీర్చిదిద్దిందన్నారు. నూతన అంశాలను తెలుసుకోవడానికి, ఆవిష్కరించడానికి ఆసక్తి చూపాలన్నారు. ఏయూకు బ్రాండ్ అంబానీర్లుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక యుగంలో సమయ పాలన, నాణ్యత నిలుపుకోవడం, వ్యయ నియంత్రణ కీలకంగా -మారుతున్నాయన్నారు. సమర్థత దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలో ప్రతిష్టాత్మకంగా స్టార్టప్, ఇంక్యుకేషన్ కేంద్రాలను, సైంటిఫికల్ లాబరేటరీలను, సైతం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కెరియర్ను మలచుకోవడానికి నిర్దిష్ట ప్రణాళిక "అవసరమన్నారు. ఏయూఎస్ఏ నిర్వహించే కోర్సులకు విదేశీ ఆచార్యులు సైతం బోధన జరుపుతారన్నారు. పరిశ్రమల నిపుణులను సైతం ఆహ్వానించి ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే ప్రయత్నం చేస్తామున్నారు. డబల్యూ ఎన్ఎన్ గ్లోబల్ సర్వీసెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, లొకేషన్ హెడ్ ఆర్.ఎల్ నారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశలో చేసే ప్రతీ పని వారి ప్రగతికి దోహదకారిగా నిలుస్తుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. కార్పొరేట్ ప్రొఫెషనల్గా మారాలా, ఎంటర్ప్యూవర్గా మారాలా అనే విషయాన్ని యువత నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రగతికి జ్ఞానమే ప్రధానమనే వాస్తవాన్ని గుర్తెరిగి నడుచుకోవాలని సూచించారు. వాస్తవిక ప్రపంచంతో నిత్యం అనుసంధానమై జీవనం సాగించాలని తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ బిలివి ఎంబిఏ కోర్సులో మెదటి సెమిస్టర్లో రెండు పేపర్లు ఐఐఎం, ఫ్యాకల్టీ బోధన చేస్తారన్నారు. ఈకోర్సును ఐఐఎంఏ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయంగా అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా దీని నిర్వహణ ఉంటుందన్నారు. మేనేజ్మెంట్ విద్యకు పెరుగుతున్న ఆదరణకు అనుగుణంగా కోర్సును



రూపకల్పన చేసి అందించడం జరిగిందన్నారు. ప్రతీ విద్యార్థిని ఇంటర్ప్రెన్స్ చేసే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. మూక్స్, ఆన్లైన్ కోర్సులు నిర్వహించే దిశగా విద్యార్థులను మార్గదర్శకం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఓ డాక్టర్ ఎన్. సారబంది వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్. ధనుంజయ రావు, బసిఆర్ చెయిన్ ప్రొఫెసర్ హెచ్. పురుషోత్తం, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరప్పు, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె భట్టి తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను కార్యరూపంలో చూపండి

**ఎయూ న్యూస్, మార్చి :** ఉద్యోగులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఏయూ లైబ్రరీ విభాగం ఉద్యోగులకు నిర్వహించిన వారం రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శిక్షణలో భాగంగా నేర్యుకున్న నైపుణ్యాలను కార్యరూపంలో చూపుతూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాల వలన ఆత్మస్థైర్యం అలవడుతుందన్నారు. డిజిటల్ యుగంలో సైతం గ్రంధాలయాలు విశ్వవిద్యాలయాలకు అయువుపట్టులుగా నిలుస్తున్నాయన్నారు. నేర్చుకున్న అంశాలను ఆచరణలో చూపాలని సూచించారు. హెచ్ఐసి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ తమ కేంద్రం అత్యుత్తమ ప్రమాణాలతో దీక్షణ అందిస్తుందన్నారు. గ్రంథాలయాధికారి ఆచార్య కె. విశ్వేస్వర రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న ఉద్యోగులకు యోగ్యగా పత్రాలను ప్రధానం చేశారు.




# విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళన వద్దు

### పూర్తి స్థాయిలో దర్శలు చేపట్టాం







**ఎయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఆర్యోగంపై ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. వర్సిటీ విద్యార్థుల హాస్టల్స్ కోలిడ్ సోకిన విద్యార్థులను ప్రత్యేకంగా క్వారంటైన్లో ఉ చామమన్నారు. మిగిలిన విద్యార్థులను ఐసొలేషన్లో ఉంచడం జరిగిందన్నారు. వీరు రానున్న 10 రోజుల పాటు వర్సిటీ హాస్టల్లో ఐసోలేషన్లో ఉంటారన్నారు. వీరికి అవసరమైన వైద్య, భోజన సదుపాయాలను వర్సిటీ పరంగా కల్పించడం జరుగుతోందన్నారు. వీరి ఆరోగ్యం పై ఎటువంటి ఆందోళన చెందవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన సూచించారు. విద్యార్థుల ఆర్యోగం మెరుగ్గా ఉందని, జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ వి.విజయ్ చంద్ తో సహా ఏఎంది ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డిఎంహెచ్, డాక్టర్ సూర్యనారాయణ, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ చరప్రసాద్, ఆర్డిఓ పెంచల కిషోర్, జీవీఎంసీ సిఎంఓ డాక్టర్ శాస్త్రిలు వర్సిటీ హాస్టల్ను పరిశీలించారన్నారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేస్తున్నారున్నారు. శనివారం సైతం విద్యార్థులు, విద్యార్థినుల హాస్టల్లో కావిడ్ నిర్ధారణ పరీక్షలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. హస్టల్ పరిసరాలు, ప్రాంగణాలలో కానిలేషన్ పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా యంత్రాంగంతో ఏయూ పారిటర్ర విభాగం సమన్వయం చేస్తూ నిరంతరం పారిశుధ్యం మెరుగు పరుస్తూ, పూర్తిస్థాయిలో జాబిలేషన్ చర్యలు చేపట్టామని తెలిపారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422